

నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

మంగళవారం 15 జూలై 2025 6 పేజీలు




## మహిళా సాధికారత సాధనే

# ప్రభుత్వ లక్ష్యం

- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి

- రూరల్ సెగ్మెంట్ లో ఘనంగా ఇందిరా మహిళా శక్తి సంబురాలు

- కలెక్టర్ తో కలిసి మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

2లో





## రుచిగా భోజనం పెడుతున్నారా

- బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి

**సూర్య- బాన్సువాడ**

భోజనం ఎలా ఉంది, రుచిగా భోజనం పెడుతున్నారా, వసతులు ఎలా ఉన్నాయని, రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజుతో కలిసి ఆయన సోమవారం వర్ని, రుద్రూర్ మండల కేంద్రాల్లోని పలు వసతి గృహాలను అకస్థికంగా తనిఖీ చేశారు. బాన్సువాడ నియోజకవర్గం రుద్రూర్ మండలం అంబం గ్రామంలోని తెలంగాణ మోడల్ పాఠశాల ,జూనియర్ కళాశాల, బాలికల వసతి గృహం, వర్ని మండలం లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, కోటయ్య క్యాంపు లోని షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ బాలికల వసతి గృహం, గిరిజన బాలుర ఆశ్రమం పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సరుకుల నిల్వలను పరిశీలించారు. కూరగాయల నాణ్యతను స్వయంగా పరిశీలించి, రుచికరమైన భోజనం అందిస్తున్నారా అనివిద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా అంటూ ఆయనే అల్పాహారాన్ని భుజించి (మిగతా 2లో)

## సూర్య కథనానికి స్పందన



వనమహోత్సవానికి

ఉత్సాహం కరువు

- షెడ్యూలు విడుదల చేయని అధికారులు

సూర్య వేల్పూర్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వన మహోత్సవ కార్యక్రమానికి వేల్పూర్ మండలంలోని ఉత్సాహం కరువైంది. రాష్ట్రంలోని గత నాలుగు రోజుల క్రితమే వన మహోత్సవ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అట్టహాసంగా ప్రారంభించిన ఇట్టి కార్యక్రమానికి వేల్పూర్ మండలంలో ఉత్సాహం కరువైంది. గ్రామాల్లోని నర్సరీల ద్వారా మొక్కలను ఏర్పాటు చేసి అట్టి మొక్కలను గ్రామంలోని అంతర్గత రోడ్లకు లేదా వ్యవసాయ క్షేత్రంలోనూ గీత కార్మికులకు మొక్కలను అందజేసి ఉపాధి కూలీల ద్వారా నాటే కార్యక్రమం చేయవలసి ఉంటుంది. కానీ ఇప్పటివరకు ఏ గ్రామంలో ఎన్నెన్ని మొక్కలు నాటాలో (మిగతా 2లో)

**సూర్య వేల్పూర్**

సూర్య ఎఫెక్ట్

రాష్ట్రవ్యాప్తంగా వన మహోత్సవం ప్రారంభమవుతున్న దృష్ట్యా వన మహోత్సవానికి ఉత్సాహం కరువు అని సూర్య దినపత్రికలో 12వ తేదీన వచ్చిన శీర్షికకు అధికారులు స్పందించి వనమహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమాన్ని రాష్ట్ర సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమాన్ని పచ్చల నడుకుడా గ్రామంలో కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభోత్సవం చేశారు. అలాగే వేల్పూర్ మండల కేంద్రంలోని హెూం సీడ్ ఇంటింటికి మొక్కల పంపిణీ చేశారు .అలాగే ప్రతి గ్రామంలోని మొక్కల పంపిణీ (మిగతా 2లో)



### ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను

## వెంటనే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ఆశీష్ సంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ప్రజావాణి ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా ఐడిఓసి లోని సమావేశ మందిరంలో



## కామారెడ్డి జిల్లాకు మంత్రి సీతక్క రాక

- జిల్లా అభివృద్ధిపై అధికారులతో

సమీక్షా సమావేశం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పంచాయతీరాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కామారెడ్డి జిల్లా కేంద్రానికి మంగళవారం రోజున వస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశీష్ సన్వాన్ తెలిపారు. మంత్రి సీతక్క ఉదయం ఏడు గంటలకు హైదరాబాద్ నుండి బయలుదేరి 10 గంటలకు స్థానిక గురుకుల పాఠశాలలో (మిగతా 2లో)



# మహిళా సాధికారత సాధనే ప్రభుత్వ లక్ష్యం

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**
మహిళా సాధికారత సాధనే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతి కోసం విస్తృత కార్యక్రమాలను అమలు చేస్తోందని నిజామాబాద్ రూరల్ శాసన సభ్యులు డాక్టర్ ఆర్.భూపతి రెడ్డి అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ముందుకు వెళ్తోందని గుర్తు చేశారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం పరిధిలో ఇందిరా మహిళా శక్తి సంబురాలను సోమవారం అట్టహాసంగా నిర్వహించారు. బోర్గం(పి) శివారులోని భూమారెడ్డి కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేశారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డితో కలిసి మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, లోన్ బీమా, బాధిత కుటుంబాలకు ప్రమాద బీమా పరిహారం చెక్కులను పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆర్థిక తోడ్పాటుతో వ్యాపార లావాదేవీల నిర్వహణ ద్వారా సాధించిన ఆర్థిక ప్రగతి గురించి ఆయా సంఘాల మహిళా సభ్యులు వివరిస్తూ, తోటి సభ్యులలో స్ఫూర్తిని పెంపొందించారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ, మహిళల అభ్యున్నతికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తూ చేపట్టిన వెనువెంటనే ఉచిత ప్రయాణాన్ని అమలులోకి తెచ్చిందని గుర్తు చేశారు. మహిళల ఉచిత ప్రయాణ చార్జీలను ప్రభుత్వమే భరిస్తోందని, 18 నెలల కాలంలోనే ఆర్టీసీకి రూ. 6500 కోట్లు చెల్లించిందని అన్నారు. మహిళా సాధికారతను కేవలం



నినాదానికే పరిమితం చేయకుండా ఆచరణలో అమలు చేసి చూపుతున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే మహిళలను లబ్ధిదారులుగా ఎంపిక చేస్తూ ఇందిరమ్మ ఇళ్ళను వారి పేరిట మంజూరు చేస్తున్నామని గుర్తు చేశారు. ఇళ్ళ నిర్మాణాలు చేపట్టేలా లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణ సదుపాయం కల్పిస్తున్నామని అన్నారు. స్వశక్తితో మహిళలు సాధికారత దిశగా పయనించేలా సోలార్ పవర్ ప్లాంట్ లు, ఆర్టీసీ అద్దె బస్సులు, పెట్రోల్ బంక్ లు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లు, మహిళా శక్తి బజార్లు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో బడులలో మౌలిక సదుపాయాల కల్పన పనులు, స్కూల్ యూనిఫామ్ ల స్టిచింగ్, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ వంటి అనేక అంశాలలో మహిళా సంఘాలకు అవకాశం కల్పిస్తూ వారి ఆర్థిక పురోగతికి బాటలు వేస్తోందని అన్నారు. ఏటా రూ. 25 వేల కోట్ల చొప్పున నాలుగేళ్లలో మహిళల సంక్షేమ, అభివృద్ధికి ప్రభుత్వం రూ. లక్ష కోట్లు ఖర్చు చేస్తుందని అన్నారు. కేవలం ఆర్థికంగా బలోపేతం చేయడమే కాకుండా రాజకీయ రంగంలో కూడా సరైన ప్రాతినిధ్యం కల్పించేలా చట్టసభలలో 33శాతం రిజర్వేషన్లు కల్పించాలని తీర్మానం చేసి కేంద్రానికి పంపామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటును పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని మహిళా సంఘాలకు సూచించారు. కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, మహిళా సంఘాల ఆర్థిక అభ్యున్నతి కోసం ప్రభుత్వం బ్యాంకు లింకేజీ, వడ్డీ లేని రుణాలను పెద్ద మొత్తంలో పంపిణీ చేస్తోందని అన్నారు. జిల్లాలోని 20,547 మహిళా సంఘాలకు రూ. 21.69 కోట్ల వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం మంజూరు చేసిందని వివరించారు. ఇందులో భాగంగానే నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం లోని 5781 మహిళా సంఘాలకు రూ. 5.91 కోట్ల వడ్డీ లేని రుణాలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా ప్రమాద బీమా, బీమా లోన్, బ్యాంకు లింకేజీ రుణాలను ప్రభుత్వం మంజూరు చేసిందని కలెక్టర్ వివరించారు. ప్రమాద బీమా అమలు వల్ల బాధిత కుటుంబానికి రూ. 10 లక్షల బీమా పరిహారం వర్తించడంతో పాటు మహిళా సంఘం యధావిధిగా కొనసాగేందుకు బీమా దోహదపడుతుందని అన్నారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో మహిళల అభ్యున్నతి కోసం విస్తృత స్థాయిలో చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ వేడుకలలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, డీఆర్డీఓ సాయాగౌడ్, సొసైటీల చైర్మన్లు, జిల్లా, మండల మహిళా సమాఖ్యల ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# వైభవంగా బంజారా తీజ్ ఉత్సవాలు

**సూర్య-నసురుల్లాబాద్**
మండలంలోని సంగం తండాలో సోమవారం బంజారా తీజ్ ఉత్సవాలు వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తండా నాయకులు మాట్లాడుతూ బంజారా అంటేనే ప్రకృతిని ప్రేమించే ప్రకృతి తో మమేకమన్నారు. పరమ పవిత్రంగా 9 రోజులు పాటు వివాహం కానీ అమ్మాయిలు నియమ నిష్ఠలతో ఈ వేడుకలు జరుపుతారు అన్నారు. పశుపోషణ పాడి పంటలు సుభిక్షంగా పండాలని పండగను జరుపుకుంటారన్నారు. తీజ్ పండుగమొదటిరోజు అడవికి వెళ్లి పుట్టమన్నును తీసుకువచ్చి దాన్ని జల్లెడ పట్టి దూసేరుతీగ తో తయారు చేసినబుట్టలో పుట్టమన్ను నింపుతారన్నారు



.నానబెట్టిన గోధుమలను అందులో వేసి ఎంతో పవిత్రంగా ఉపవాసం ఉంటూ మూడు పూటలు అమ్మాయిలు నీళ్ళు పోస్తారన్నారు. తొమ్మిది రోజులపాటురాత్రి వేళల్లో తండా మొత్తం కలిసి సాంస్కృతిక సాంప్రదాయాల్లో నృత్యాలు చేస్తూ పాటలు పాడుతూ ఉత్సాహంగా వేడుకలు జరుపుకుంటారు అన్నారు. తొమ్మిదవ రోజు తండా మొత్తం భవాని మాతకు మేకలను నిమర్జనానికి తయారుచేస్తారన్నారు. పరమ పవిత్రంగా నిర్వహించే, తీజ్ పండుగ రాబోయే తరాలకు, సాంస్కృతి సాంప్రదాయాలను అందించడమే ప్రధాన ఉద్దేశమని తెలిపారు. కార్యక్రమంలో తండా నాయకుడు దూప్ సింగ్, కరోబరి భూపతి, ఆలయ పూజారి ఫుల్ సింగ్ మహరాజ్,జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ సునీల్ రాథోడ్,మాజీ ఎంపీపీ విట్టల్,పాకిరా నాయక్,సంగ్యా, చందర్ నాయక్,శ్రీచంద్ తదితరు లు పాల్గొన్నారు.

# మానస సరోవరం యాత్ర భక్తులకు మెడికల్ కిట్ల పంపిణీ

**సూర్య,బీర్కూర్**
బీర్కూరు మండల కేంద్రం నుండి అమర్నాథ్ యాత్ర, మానససరోవరం యాత్రకు బయలుదేరుతున్న అయ్యప్ప భక్తులు సుధాకర్ యాదవ్, గుడికొండ సుభాష్, దారం నాగరాజు, ఆరే సాహెబ్రావ్ భక్తులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సామాజిక కార్యకర్త సీతాలే రమేష్ భక్తులకు 3400 రూపాయల మెడికల్ కిట్లను ఉచితంగా అందజేశారు. ప్రతి సంవత్సరం అయ్యప్ప భక్తులకు అందజేయడం జరుగుతుందని ఈ సంవత్సరం అమర్నాథ్ యాత్ర భక్తులకు మెడికల్ కిట్లను అందజేయడం చాలా సంతోషంగా ఉందని, పరమేశ్వరుని ఆశీర్వాదాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ట్రెజరర్ గాలయ్య తదితరులు ఉన్నారు.






# ఘనంగా కాంగ్రెస్ మండల యువ నాయకుడు జన్మదిన వేడుకలు

**సూర్య,బీర్కూర్**
బీర్కూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు మియాపురం శశికాంత్ జన్మదిన వేడుకలను స్నేహితులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి తమ ప్రియమైన స్నేహితునికి మిఠాయిలు తినిపిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామంలో ఊరేగింపుగా ద్విచక్ర వాహనాలపై బయలుదేరి టపాసులు పేల్చుతూ గాంధీ చౌక్ లో కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో మేకల రాజు, శేఖర్ యాదవ్, ప్రభాకర్,క్యాకప్ప ధర్మతేజ,మదన్ తదితరులు ఉన్నారు.

# రుచిగా భోజనం పెడుతున్నారా

(మొదటి పేజీ తరువాయి)
నాణ్యతను పరిశీలించారు. వసతిగృహాల్లో చదువుకునే విద్యార్థులను కన్నబిడ్డల్లా చూసుకుంటూ కంటికి రెప్పలా కాపాడుకోవాలని, సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో వర్ని మండల మార్కెట్ కమిటీ అధ్యక్షులు సురేష్ బాబా, వర్ని, రుద్రూర్ మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)
అదనపు కలెక్టర్లు విక్టర్, చందర్ నాయక్ ల తో కలిసి ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఈరోజు ప్రజావాణి కార్యక్రమానికి 95 అర్జీలు వచ్చినాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ ప్రజావాణి అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలించి శనివారంలోగా దరఖాస్తులను పరిష్కరించి అర్జి దారులకు న్యాయం చేయాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లాకు మంత్రి సీతక్క రాక

(మొదటి పేజీ తరువాయి)
వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటుతారు అనంతరం ప్రభుత్వ పాఠశాలల్లో మొక్కలు నాటి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశంలో పాల్గొంటారు. అనంతరం భోజన విరామం తర్వాత శ్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా సదస్సులో పాల్గొని ఆమె ప్రసంగిస్తారు. అనంతరం తిరిగి హైదరాబాదు తిరిగి వెళ్ళిపోతారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అధికారులు తగిన ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి రాకతో కట్టి పోలీస్ బందోబస్తు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# సూర్య కథనానికి స్పందన

(మొదటి పేజీ తరువాయి)
కార్యక్రమాన్ని ప్రారంభోత్సవం చేసి హరితహారాన్ని ముందుకు తీసుకెళ్తామని ఎంపీడీవో బాలకిషన్ తెలిపారు. ప్రతి గ్రామానికి నర్సరీ నుండి మొక్కలను సేకరించి అవసరమైన మేర మొక్కల నాటాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించడం జరిగింది అన్నారు. వన మహోత్సవాన్ని ఉత్సావంతంగా పూర్తి చేసి వేల్పూర్ మండలాన్ని ముందస్తులో ఉంచుతామని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలకిషన్, ఎంపీ ఓ సాయిలు, కాంగ్రెస్ నాయకులు టక్కరి గంగాధర్, పచ్చల నడు కూడా గ్రామస్థాయి కాంగ్రెస్ నాయకులు, ఆశ వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 94 ఫిర్యాదులు

**సూర్య ఇందూర్**
ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో



సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 94 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్లతో పాటు మెప్మా పీ.డీ రాజేందర్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నగర శివారులో చిరుత సంచారం

**సూర్య - మోపాల్**
నిజామాబాద్ నగరంలోని 300 క్వాటర్స్ నీటి ట్యాంక్ వద్ద ఆదివారం చిరుత కనిపించడంతో స్థానికులు భయ భ్రాంతులకు గురయ్యారు. ఊర పండుగ సంబరాలు జరుపుకుంటున్న సమయంలో చిరుత సంచారం కలకలం రేపింది. స్థానికులు అటవీశాఖ నార్త్ రేంజ్ అధికారి సంజయ్ గౌడ్ సమాచారం అందించారు. దీంతో అటవీ అధికారులు పరశీలించి చిరుత సంచారం నిజమేనని నిర్ధారించారు. ప్రజలు రాత్రి వేళల్లో ఒంటరిగా తిరగొద్దని, అప్రమత్తంగా ఉండాలని సెక్షన్ అధికారి ప్రతాప్ బీట్ ఆధికారులు నవీన్, ప్రవీణ్, అవగాహన కల్పించారు.

# భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని తిప్పాపూర్ గ్రామ వివిధ పార్టీలకు చెందిన 100 మంది యువకులు, కుల సంఘాల సభ్యులు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న పథకాలు, అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. అనంతరం ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటిసారిగా కులగణన చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తున్నామని,కెసిఆర్ ప్రభుత్వం ఉద్యమకారులను మోసం చేసి రోడ్డుపాలు చేసిందని, కెసిఆర్ కుటుంబం మాత్రం అందలం ఎక్కిచ్చిందన్నారు. బిఆర్ఎస్ నాయకులు నిజాలు మాట్లాడితే మీడి యాపై దాడి చేస్తున్నారని, ఫోన్ ట్యాపింగ్ కేసులో కెసిఆర్ కుటుంబం జైలుకు వెళ్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మాయ మాటలతో మభ్య పెట్టే బిజెపి కి గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు కుంట లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్యాల సుదర్శన్, పార్టీ సీనియర్ నాయకులు అందే దయాకర్ రెడ్డి, నీల ఆంజనేయులు పెద్ద ఎత్తున పార్టీ నాయకులు ఉన్నారు

## మండలంలో పిఆర్టియు సభ్యత నమోదు కార్యక్రమం

**సూర్య రెంజల్**



ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు పిఆర్టియు ఎల్లవేళలా ముందు ఉంటుందని పిఆర్టియు మండల అధ్యక్షుడు సోమలింగం గౌడ్ అన్నారు. సోమవారం రెంజల్ మండలంలోని నీలా జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పిఆర్టియు రెంజల్ మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో పిఆర్టియు ముందుంటుందని, పెండింగ్ లో ఉన్నటువంటి బిల్లును కూడా ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించడం జరుగుతుందని, ప్రమోషన్ల షెడ్యూల్ కూడా త్వరలో జరుగుతుందని తెలిపారు. ఈ సభ్యత నమోదు కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా మాజీ ఉపాధ్యక్షులు శంకర్, కార్యదర్శి కిషోర్, రాష్ట్ర మరియు మండల అసోసియేట్ అధ్యక్షులు సాయిబాబా, తాహెర్, పి ఆర్ టి యు సభ్యులు నాందేవ్, సునీల్, శ్రీరామ్ నాయక్, శంకర్, అయూబ్, శ్రీనివాస్, మండల బాధ్యులు అపర్ణ, రాజశ్రీ ,ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## టీజీవీపి నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య- బిక్కనూర్**



మండల తెలం గాణ విద్యార్థి పరిషత్ నుతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు.మండల అధ్యక్షుడిగా దేవుని భరత్ రాజ్, మండల ఉపాధ్యక్షు డిగా రాయలపురం కార్తీక్,కమిటీ సభ్యులుగా రంజిత్, మనోజ్, కైఫ్, బన్నీ, చరణ్,నరేష్,సందీప్ కార్తీక్,భానుచందర్ లను ఎన్నుకు న్నారు. ఈ సంద ర్భంగా వారు మాట్లా డుతూ విద్యారంగ సమస్యలపై ఎప్పటికప్పుడు పోరా టం చేసి విద్యార్థులకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం సంజయ్,నియోజకవర్గ ఇన్చార్జ్ ఎండి సమీర్ ఉన్నారు.

## డ్రాంక్ అండ్ డ్రైవ్ లో ఒకరికి జైలు శిక్ష

**సూర్య బాల్కొండ**



బాల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రాంక్ అండ్ డ్రైవ్ లో పట్టుపడిన వారికీ కౌన్సిలింగ్ అనంతరం కోర్ట్ లో హాజరుపరుచారు, బాల్కొండ పరిధిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్టు ఎస్సై శైలందర్ తెలిపారు, పట్టుకున్నావురిలో మెండోరా మండల కేంద్రనికి చెందిన వేముల ఒడ్డె సాయిలు అనే వ్యక్తికి ఆర్మూర్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ గట్టు గంగాధర్ రెండు రోజుల సాధారణ జైలు శిక్ష విధించినట్టు ఎస్సై తెలిపారు.

## నిత్యవసర సరుకులు తనిఖీ చేసిన ఆరోగ్య సిబ్బంది

**సూర్య రెంజల్**



విద్యార్థులకు అందించే నాణ్యమైనటువంటి భోజనానికి సంబంధించిన నిత్యవసర సరుకులను ఆరోగ్య విస్తీర్ణ అధికారులు శ్రావణ్ కుమార్, రవీందర్ తనిఖీ చేశారు. మండల కేంద్రంలోని తెలం గాణ ఆదర్శ కళాశాల బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసి, నిత్యవసర సరుకులను పరిశీలించారు. కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్నటువంటి నిత్యవసర సరుకులను విద్యార్థులకు మధ్యాహ్న భోజన సమయంలో, ఉదయం- సాయంత్రం వేళలో వసతి గృహంలో టిఫిన్, భోజనం, స్నాక్స్ కు సంబంధించిన రికార్డులను తనిఖీ చేసి, వస్తువులను కూడా పరిశీలించారు. వర్షాకాలంలో విద్యార్థులకు ఎటువంటి అనారో గ్యాల బారిన పడకుండా ఉండేందుకు పరిశుభ్రతలను పాటించే విధంగా చూడాలని సిబ్బందికి ఆదేశించారు. వీరి వెంట మెట్రిన్ సుచిత్ర, ఆరోగ్య సిబ్బంది లక్ష్మి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కలెక్టర్ కు పిర్యాదు చెయ్యడానికి వచ్చిన అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామస్తులు

**- గ్రామం లో పురుగుల నుండి విముక్తి కల్పించాలి**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిది**



కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన గోదాం నుండి గ్రామం లోకి లక్క పురుగులు విపరీతంగా వస్తున్న యని అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామస్తులు సోమవారం ప్రజావాణి లో కలెక్టర్ ఆశిష్ సంగ్వ న్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామం లో పురుగులు అన్నం తినే సమయం లో అన్నం ప్లేట్ లలో పడుతున్నాయని దింతో గ్రామం లో తినడానికి ప్రజలకు ఇబ్బంది గా మారిందన్నారు. చిన్నపిల్లలపై లక్క పురుగులు వాలి చిన్నారులకు కరవడంతో చిన్నారులు ఆసుపత్రుల పాలవుతున్నారని పేర్కొన్నారు. కలెక్టర్ ఆశిష్ సంగ్వన్ డిపిఓ గ్రామానికి వెళ్లి విచారణ చేపట్టాలని ఆయన సూచించారు.

## కేంద్ర పరిశ్రమలను ఏర్పాటు చేయాలి

**సూర్య- బిక్కనూర్**



మండలంలో పరిశ్రమల స్థాపనకు అనువైన స్థలంతో పాటు అన్ని రకాల వసతులు ఉన్నాయని, కేంద్రానికి సంబంధించిన పరిశ్రమలను ఏర్పాటు చేయాలని, యూత్ కాంగ్రెస్ నాయకుడు పున్న అఖిల్ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కోరారు. సోమవారం హైదరాబాదులో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి మండలంలో ఉన్న పారిశ్రామిక వాడలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తే జిల్లా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని వివరించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ కేంద్ర పరిశ్రమల ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## రామేశ్వర్ పల్లెలో రామాలయ స్లాబు నిర్మాణ పనులు ప్రారంభం

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని రామేశ్వర్ పల్లిలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయ స్లాబు నిర్మాణ పనులను సోమవా రం ఆలయ నిర్మాణ కమిటీ సభ్యు లు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణానికి మండలంలోని ర్యాగట్లపల్లికి చెందిన నాగన్నగారి శ్రీకాంత్ రెడ్డి 15 వేల ఒక వంద 16 రూపాయలు, లక్ష్మీ దేవుని పల్లికి చెందిన గడ్డం సిద్ధిరా మిరెడ్డి 11 వేల 16 రూపాయలు, బిక్కనూరుకు చెందిన గజ్జల బిక్షపతి 11 వేల ఒక వంద 16 రూపాయలు, అంతంపల్లికి చెందిన చిట్టెడి రాజిరెడ్డి 11 వేల 16 రూపాయల విరాళాల ను ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వీడిసి అధ్యక్షుడు మద్ది సూర్యకాంత్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు తక్కల్ల నర్సారెడ్డి, నాయకులు చంద్రారెడ్డి, వినోద్ గౌడ్, నరేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి సభ్యులు ఉన్నారు

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య- బిక్కనూర్**



స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు తిరుమల్ స్వామి ఆధ్వర్యంలో సోమవారం సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక సినిమా టాకీస్ చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం బీసీ నాయకులు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం దేశానికే ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్యాల సుదర్శన్, మాజీ వైస్ ఎంపీపీ తాటిపాముల లింబాద్రి, గజ్జె సురేష్, నీల ఆంజనేయులు, సాజిద్, మద్దూరి రవి, కర్నాల శ్రీనివాస్ పార్టీ బిసి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## బహుజన ఆలయ్ బలయ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**సూర్య- బిక్కనూర్**



భారత రాజ్యాంగం రచించబడి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 27వ తేదీన నిర్వహిస్తున్న భారత రాజ్యాంగ పరిరక్షణ బహుజన ఆలయ్ బలయ్ కార్యక్రమానికి హాజరుకావాలని మండల మాజీ ఎంపీపీ బైండ్ల సుదర్శన్ కు జిల్లా అధ్యక్షులు బొంద రాజ్ కుమార్ సోమవారం ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బట్టెంకి బాల్ రాజు,జిల్లా గౌరవ అధ్యక్షుడు గ్యార చంద్రం,మాచారెడ్డి మండల అధ్యక్షుడు మారుపాక లక్ష్మీరాజం, బీబీపేట్ మండల ఉపాధ్యక్షుడు రొడ్డ రాజు,కామారెడ్డి పట్టణ జనరల్ సెక్రెటరీ దెబ్బటి రవితేజ, సదాశివా నగర్ ప్రధాన కార్యదర్శి బోండ్ల రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**సూర్య - మోపాల్**

మోపాల్ మండల్, కాస్పగ్ తండా, పరిసరాల్లోని వాగులో ఇసుకను అనుమతి లేకుండా తరలిస్తున్న స్థానికుడు బాధవత్ పీర్ సింగ్ పై కేసు నమోదు చేసి ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకుని ఠాణాకు తరలించి నట్లు ఎస్ ఎచ్ వో సుస్మిత తెలిపారు.

# సైబర్ నేరాలపై అవగాహన

**సూర్య పెద్ద కొడపుగల్**



పెద్దకొడప్ గల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో కామారెడ్డి జిల్లా "కామారెడ్డి పోలీసు కళాబృందం" వారి సామాజిక అవగాహన కార్యక్రమం సోమవారం రోజున ఎస్సై అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలబాలికలు చదువుపై దృష్టి పెట్టి క్రమశిక్షణతో కృషి చేయడం వలన ఉత్తమ భవిష్యత్తు లభిస్తుందని అన్నారు పోలీసు కళా బృందం సభ్యులు పాటలు,మాటలతో విద్యార్థులకు వివరించారు. సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలు, గిఫ్ట్ లు వచ్చాయని, మీరు లక్కీ డ్రా లో గెలుపొందారని, ఆన్లైన్లో తక్కువ ధరకే వాహనాలు, వస్తువులు దొరుకుతాయని మోసం చేయడం జరుగుతుంది. అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి మీ పేరు మీద మా యాప్ లో లోన్ వచ్చిందని లేదా మీకు QR కోడ్ పంపించి దానిని స్కాన్ చేస్తే మీకు డబ్బులు వస్తాయని చెప్పిన యెడల నమ్మక ండి. అది సైబర్ మోసం అని తెలుసు కోండి. ఇంటర్నెట్లో ఓటీపీ నంబర్ గానీ బ్యాంక్ కార్డ్స్ నంబర్ గానీ ఎవరికీ పంపవద్దని, ఒకవేళ ఎవరై నా సైబర్ నేరానికి గురైనట్లయితే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నంబర్ 1930 కి లేదా పోలీసు కంట్రోల్ రూమ్ నంబర్ 8712659360 కి లేదా సంబంధిత పోలీసు స్టేషన్ కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. గంజాయి మొదలగు మత్తు పదార్థాల అక్రమ రవాణా మరియు వినియోగం వలన భవిష్యత్తులో యువత ప్రమాద ంలో పడుతుందని, మత్తు పదార్థాల బారిన పడి ఎంతోమంది యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందని, కొంత మంది యువత జల్సా జీవితం తో పాటు సులభంగా డబ్బు సంపాదన కోసం అక్రమ మార్గంలో గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలను విక్రయిస్తూ అక్రమ రవాణాకు పాల్పడుతు న్నారని తెలిపారు. అలాంటి నేరస్తులతో పాటు, మత్తు పదార్థాలను వినియోగించే వ్యక్తులకు చట్టపరమైన శిక్షలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో స్థానిక ఎస్సై అరుణ్ కుమార్ తో పాటు పోలీస్ కళాబృందంఇంచార్జీ తిరుపతి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యవసాయ అధికారి బదిలీ
## ఆయన స్థానంలో మోహన్ రెడ్డి నియామకం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




కామారెడ్డి జిల్లాలో పనిచేస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్ కామారెడ్డి నుండి బదిలీ అయ్యారు. ఆయన స్థానం లోవికారాబాద్ జిల్లా నుండి బధిలి పై జిల్లా వ్యవసా యాధికారి గా నియామకమైన యన్. మోహన్ రెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్ తో కలిసి సోమవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందజేసి జిల్లా వ్యవసాయ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వర్షాకాలం ప్రారంభమై నందున రైతులకు, వ్యవసాయ శాఖకు ఈ సీజన్ చాలా ముఖ్యమైనదని అప్రమత్తంగా ఉండి వానకాలం పంట సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఎరువులు, విత్తనాల సరఫరా, నకిలీ విత్తనాలు, మందులను అరికట్టడం మరియు రైతులను చైతన్య పరచడం తదితర విధులను జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ నూతన జిల్లా వ్యవసాయ అధికారికి సూచించారు. ఇప్పటివ రకు జిల్లా వ్యవసాయ అధికారిగా పనిచేసిన తిరుమల ప్రసాద్ నిజామాబాద్ ఆత్మ డైరెక్టర్ గా బదిలీ అయ్యారు.

## మహిళలు సాధికారత సాధించాలంటే ఆర్థికంగా నిలబడాలి

**- జిల్లా కలెక్టర్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో పనిచేస్తున్న జిల్లా మహిళా సాధికారత కేంద్రం మరియు సోనియా శంకర్ ఫౌండేషన్ వారు కలసి బేటీ బచావో బేటీ పడవో పథకము లో భాగంగా కుట్టు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శిక్షణ పొందిన 60 మంది మహిళలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సర్టిఫికెట్ ప్రధా నం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశీష్ సర్వాన్ మాట్లాడుతూ మహిళాలు సాదికరత సాధించాలి అంటే ఆర్థికంగా వారు వారి కాళ్లపై నిలబడే విధంగా ఇటు వంటి కార్యక్రమాలలో పాల్గొనాలని స్కిల్ డెవలప్మెంట్ చేసుకోవాలని చెబుతూ ఈ కార్యక్రమంలో వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఏ ప్రమీల జిల్లాలోని సిడిపిఓలు సూపర్వైజర్ జిల్లా మహిళా సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**సూర్య- నవీపేట్**




మండలంలో గల నాళేశ్వర్ గ్రామానికి చెందిన తోట దశరథ్ 60 వేలు, కొట్టే కోటేశ్వర్ 60 వేలు, తోట కవిత 15 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మాజీ మంత్రివర్యులు స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిన్న దొడ్డి ప్రవీణ్ మాట్లాడుతూ.. ఆసుపత్రి ఖర్చులకోసం ముగ్గురు సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా మాజీ మంత్రివర్యులు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సహకారంతో అనారోగ్య కారణాలతో చికిత్స చేయించుకున్న నాళేశ్వర్ గ్రామానికి చెందిన ముగ్గురు బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశామని తెలిపారు. ఈ చెక్కులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి చికిత్స ఖర్చులకోసం ఉపయోగపడతా యని తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు మంజూరుకు కృషిచేసిన మాజీ మంత్రివర్యులు స్థానిక శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డికి బాధితుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాజన్న, భీమారెడ్డి, మాజీ సర్పంచ్ నర్సింగ్ రావు, గ్రామ అధ్యక్షులు సంపత్, పోతన్న, నరేందర్, ఎర్రన్న, సుధాకర్, లింగం, శ్రీకాంత్, శ్రీధర్, నవీన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

### జిల్లాలో ఎక్కడైనా సరే ట్రాన్స్ఫార్మర్లు చెడిపోతే
## 24 గంటల్లో నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు

**- ఎస్ ఈ శ్రవణ్ కుమార్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి సర్కిల్ , చిన్న మల్లారెడ్డి గ్రామంలో రైతులు ట్రాన్స్ఫార్మర్ చెడిపోయిందని తెలియజేయగానే కొత్త ట్రాన్స్ఫార్మర్ ను అమర్చామని సూపెరింటెండింగ్ ఇంజనీర్ శ్రావణ్ కుమార్ స్పష్టం చేశారు . విద్యుత్ ప్రమాణాల అనుగుణంగా 48 గంటల్లో ఏర్పాటు చేశామని తెలిపారు . ఎక్కడ ట్రాన్స్ఫార్మర్లు కాలిపోయిన వెంటనే మా దృష్టికి తీసుకువస్తే వెంటనే ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు . పట్టణాలలో 24 గంటలు , రూరల్ ప్రాంతాలలో 48 గంటల్లో నే అందిస్తున్నామని ఈ సందర్భంగా వివరించారు . రైతులకు మెరుగైన , నాణ్యమైన విద్యుత్ సరఫరా అందిస్తున్నామని, ఒక వేళా ఎటువంటి సమస్యలు ఉన్న టోల్ ఫ్రీ నంబర్ 1912 కి సంప్రదించాలని తెలిపారు.

## బాధితుడికి ఎల్వోసి అందజేత

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం పోచంపల్లి గ్రామానికి చెందిన బద్దం మోహన్ కుమారుడు బద్దం సిద్ధార్థ్ నరాల రుగ్మతతో బాధపడుతూ గత 15 రోజుల నుండి నిమ్స్ లో వైద్య సేవలు తీసుకుంటున్న దృష్ట్యా ఈ విషయం ముత్యాల సునీల్ రెడ్డికి తెలియజేయడంతో బద్దం సిద్ధార్థ కు రెండున్నర లక్షల రూపాయల ఎల్వోసి ని బాల్కొండ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి మంజూరు చేయించారు. ఇట్టి చెక్కును బద్దం మోహన్ కు అందజేశారు .ఈ సందర్భంగా ముత్యాల సునీల్ రెడ్డికి ఎల్లవేళలా రుణపడి ఉంటామని అన్నారు. మంజూరు కి కృషి చేసిన గోజూరు రాజేందర్, గోజురు రాజేశ్వర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## సంత మల్లన్న దీక్షలు ప్రారంభం

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం అంక్సాపూర్ గ్రామంలో శ్రావణమాసం ప్రారంభమైన దృష్ట్యా సంత మల్లన్న దీక్షలను గ్రామస్తులు స్వీకరించారు. 30 మంది స్వాములు దీక్షలను స్వీకరించారు. ఇట్టి దీక్షలు 41 రోజు ఉంటాయని అలాగే సంత మల్లన్న దేవాలయంలో ప్రతిరోజు ప్రత్యేకమైన పూజలు నిర్వహిస్తామని స్వాములు తెలిపారు. అంక్సాపూర్ గ్రామానికి ఆరాధ్య దైవమైన సంత మల్లన్న ను ఇష్టదైవంగా కొలుస్తామని గ్రామంలో పాడిపంటలు సమృద్ధిగా కురియాలని యజ్ఞ యాగాదులు నిర్వహిస్తామన్నారు.

## చెత్తను తొలగించకపోవడంతో ఇబ్బందులు

**- చూసి చూడనట్లు వ్యవరస్తున్న సంబంధితా అధికారులు**

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండల కేంద్ర ం లోని భైంసా గల్లీలో సీసీ రోడ్డు పై నుండి చెత్తను తొలగించకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటు న్నామని కాలనీ వాసులు వాపోతున్నారు. డ్రైనేజీ లో నుండి తీయించిన చెత్తను గ్రామపంచాయతీ సిబ్బంది అక్కడి నుండి తరలి ంచడం లేదని అన్నారు. ఇప్పటికైనా సంబం ధిత అధికారులు స్పందించి రోడ్డుపై నుండి చెత్తాచెదారాన్ని తొలగించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## కమ్మేసిన ముళ్ల పొదలు తొలగించండి

**సూర్య - మోపాల్**

మోపాల్ మండలంలోని కంజర వాగు ఒడ్డున ఉన్న ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ లేదు వర్షలు పడుతుండటంతో పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలు పచ్చదనంతో బడిని కమ్మేసాయి. చిన్న పిల్లలు ఉండే చోటు కావడంతో పొదలను నిర్లక్ష్యం చేస్తే విష కిటకాలతో ప్రమాదం పొంచి ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి కైనా అధికారులు, పంచాయతీ సిబ్బంది స్పందించి పెరిగిన పొదలు తొలగించాలని కోరుతున్నారు.

## ఇసుక డంపులను స్వాధీనం చేసుకున్న అధికారులు

**సూర్య రెంజల్**



మండలంలో అక్రమంగా నిలువచేసిన ఇసుక డంపులను స్వాధీనం చేసుకున్నట్లు తహసీల్దార్ శ్రవణ్ కుమార్ తెలిపారు. సోమవారం రెంజల్ మండలంలోని కందకర్తి గ్రామ శివారులో గల మొగిలిపుర లో సుమారు 300కు పైగా ట్రాక్టర్ల ఇసుక డంపులను చేసి ఉన్న ఆదివారం రోజున ట్రాస్క్ ఫోర్స్ అధికారులు సీట్ చేసినట్లు తాహసిల్దార్ తెలిపారు. ఇసుక డంపులను స్వాధీనం చేసుకోవడం జరిగిందని వాటిని ఇందిరమ్మ నిర్మాణ గృహాలకు మరియు ప్రభుత్వ నిర్మాణ పనులకు ఇసుకను అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆయన వెంట బోధన్ రూరల్ సీఐ విజయబాబు, ఎస్ఐ చంద్రమోహన్, ఆర్ ఐ రాజు, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

సూర్య
www.suryaa.com



# నేషనల్ స్టూడెంట్ పర్యావరణ్ కాంపిటీషన్-2025 పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జిల్లాలో నేషనల్ స్టూడెంట్స్ పర్యావరణ పోటీ (ఎన్.ఎస్.పి.సి) 2025 పోస్టర్ ను కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్లు విక్టర్ మరియు చందర్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వాతావరణ మార్పుల ప్రభావాల నుంచి రక్షణ కోసం విద్యార్థుల్లో పర్యావరణ నైపుణ్యాలు, ఆరోగ్యకరమైన జీవనశైలి అలవర్చుకోవడం అత్యంత అవసరమని, మొక్కలు నాటడం, నీటి సంరక్షణ, వ్యర్థాల వేరుచేయడం వంటి పద్ధతులు ప్రతి విద్యార్థికి అలవాటవ్వాలిని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తగిరంచ నరసింహారెడ్డి SA English వ్రాసిన వీడియో సాంగ్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ పోటీని హరిత్ , ద వే ఆఫ్ లైఫ్ అనే నినాదం తో పర్యావరణ సంరక్షణ అనే ఉద్దేశంగా దేశవ్యాప్తంగా



నిర్వహిస్తోందన్నారు. జూలై 1 నుండి ఆగస్టు 21 వరకు రిజిస్ట్రేషన్లు అందుబాటులో ఉంటాయనీ, కేంద్ర విద్యా, పర్యావరణ మంత్రిత్వ శాఖల సహకారంతో ఈ పోటీని నిర్వహిస్తున్నారనీ చెప్పారు. ఫలితాలు ఆగస్టు 30న విడుదల విడుదల చేస్తామన్నారు.

పోటీ ఐదు విభాగాలలో..

1. 1వ తరగతి నుండి 5వ తరగతి,
2. 6వ తరగతి నుండి 8వ తరగతి
3. 9వ తరగతి నుండి 12వ తరగతి
4. డిగ్రీ, పీజీ, పరిశోధన విద్యార్థులు
5. ఇతరులు / సాధారణ పౌరులు

పోటీలో పాల్గొనడానికి ఎలాంటి రిజిస్ట్రేషన్ ఫీజు అవసరం లేదు. ఈకో మిత్ర https://ecomitram.app/nspc/అనే మొబైల్ యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయవచ్చు. హిందీ, ఇంగ్లీష్ సహా అనేక భాషలలో క్విజ్ అందుబాటులో ఉంటుందనీ, మొక్క నాటుతున్న, నీరు సేవ్ చేస్తున్న లేదా వ్యర్థాలను వేరు చేస్తున్న మీ సెల్ఫీని అప్లోడ్ చేయడం తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రతి విద్యార్థికి పాల్గొన్నందుకు ఈ సర్టిఫికెట్ ఇవ్వబడు తుందనీ, ఉత్తమ ప్రదర్శన ఇచ్చిన విద్యా సంస్థలకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వనున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశాలలు ఈ పోటీలో పాల్గొనాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాజు, జిల్లా సైన్స్ అధికారి సిద్దారాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి

**- గ్రామాల్లో పారిశుద్ధ పనులు సక్రమంగా నిర్వహించాలి**

**- ఎల్లారెడ్డి డిఎల్పిఓ సురేందర్**

**సూర్య, నాగిరెడ్డి పేట్**



గ్రామాల్లో పారిశుద్ధ పనుల నిర్వహణ సక్రమంగా చేప ట్టాలని ఎల్లారెడ్డి డిఎల్పి ఓ సురేందర్, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. సోమవారం నాగిరెడ్డిపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో డిఎల్పిఓ సురేందర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎల్పిఓ సురేందర్ మాట్లాడు తూ వర్షాల వలన సీజనల్ వ్యాధులైన జ్వరం, డయేరియా, మలేరియా, డెంగీ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో పరిశుద్ధ పనుల నిర్వహణ చేపట్టాలని సూచించారు. గ్రామపంచాయతీ పనుల నిర్వహణకు సంబంధి ంచి రికార్డులను ఎప్పటికప్పుడు పొందుపర్చలన్నరు, గ్రామాలలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు, గ్రామాలలో చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతమయ్యేలా చూడాలని పంచాయితీ కార్యదర్శులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకర్ చారి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్ సిబ్బందికి అవగాహన శిక్షణ

**సూర్య రెంజల్**



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల ను దృష్టిలో పెట్టు కుని పోలింగ్ బూత్ సిబ్బందికి అవగాహన శిక్షణ ఇచ్చినట్లు తహసిల్దార్ శ్రవణ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పోలింగ్ బూత్ సిబ్బం దికి అవగాహన శిక్షణ కార్యక్రమం ప్రత్యేక అధికారి అయినటువంటి రాజు తో నిర్వహించినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో పోలింగ్ బూతులు నిర్వహించవలసిన విధి నిర్వహణ పట్ల అవగాహన కలిగి ఉండాలని, ఓటర్ల యొక్క జాబితాను కూడా సిద్ధంగా ఉంచాలని, పలు విధి విధానాలపై అవగాహన కలిగి ఉండాలని ఆఫీసర్ సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్ మన్సూర్, అంగన్వాడి కార్యకర్తలు, పోలింగ్ బూత్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పల్లెదవ ఖానా నిర్మాణానికి స్థల పత్రాలు అందించిన గ్రామ కమిటీ

**సూర్య ఏర్గట్ల**



నిజామాబాద్ జిల్లాఏర్గట్ల మండల కేంద్రంలోని పల్లె దవఖాన లేక గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని గ్రామ కమిటీ పల్లె దవఖాన నిర్మాణానికి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో స్థల పత్రాలను స్థానిక వైద్య సిబ్బందికి అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ , కోశాధికారి జుంగల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు అరుణ్ యాదవ్, ముస్కు మోహన్, కొలిపాక రాజేందర్, ఇబ్రపట్నం నరసయ్య,అబి, అన్వర్, అశోక్, నరేష్, ఊసన్నలు కలిసి పత్రాలు అందజేశారు. పల్లె దవాఖాన కొరకు పత్రాలు అందజేసిన గ్రామ కమిటీకి స్థానిక వైద్య సిబ్బంది ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం పచ్చల నడుకుడ గ్రామానికి చెందిన 13 మందికి బాధితుల కు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన 4,85.500 చెక్కుల ను గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బాధితులకు సోమవారం అందజేశారు. వివిధ అనారోగ్యంతో బాధపడుతూ ప్రవేట్ హాస్పిటల్లో చికిత్స చేయించుకున వారికి ఖర్చులను నిమిత్తం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా గ్రామానికి 4,85.500 దించినందుకు చాలా సంతోషంగా ఉందని గ్రామ శాఖ అధ్యక్షుడు తెలిపారు. ఈ ఆర్థిక సహాయం అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అలాగే బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి,రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ సుంకేట అన్వేష్ రెడ్డి లకు గ్రామ ప్రజల కాంగ్రెస్ పార్టీ నాయకుల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు ధన్యవాదాలు గ్రామ శాఖ అధ్యక్షుడు తెలిపారు.. ఈ కార్యక్రమంలోగ్రామ శాఖ అధ్యక్షుడు గుడాల మోహన్, కిషన్ కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ టక్కరి గంగాధర్, ఘట్టవతాల నర్సారెడ్డి, గోర్తి చక్రపాణి, గడ్డల నరసయ్య, ఆది చిన్న ముత్యాల, కురుమ రాజేందర్, మండల భోజన, అలాగే కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేలా మల్లన్న వాక్యాలు

**సూర్య- నవీపేట్**



ఎమ్మెల్సీ కల్వ కుంట్ల కవిత వ్యక్తిత్వా న్ని దెబ్బతీసేలా తీన్మార్ మల్లన్న చేసిన వాక్యాల ను తీవ్రంగా ఖండి స్తున్నా మని బినోల సొసైటీ చైర్మన్ మగ్గరి హన్మండ్లు అన్నారు. సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేం ద్రంలో పత్రిక సమావేశం ఏర్పాటుచేసి ఎమ్మెల్సీ కవిత వ్యక్తిత్వాన్ని దెబ్బతీ సేలా అనుచిత వాక్యాలు చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలను తీవ్రం గా ఖండించి అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా హన్మండ్లు మాట్లాడుతూ. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ లపై పోరాటం చేస్తున్న మా నాయకురాలు కల్వకుంట్ల కవిత వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేలా అనుచిత వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్న పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీ స్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామని తెలిపారు. తీన్మార్ మల్లన్న పై చర్యలు తీసుకోకపోతే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్ష ఉపాధ్యక్షులు అబ్బన్న, ప్రవీణ్, లోకం నర్సయ్య, సూరి బాబు, గైని సతీష్, తాహార్ బిన్ జాఫర్, సయ్యద్ అఫ్సర్, కృష్ణ, షేక్ నయీమ్, అర్జున్, పోతన్న తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వచ్చిన చెక్కును అందజేసిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య ఏర్గట్ల**



నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండలంలోని భట్టాపూర్ గ్రామనికి చెందిన గోజాల సుకన్యకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన19వేల రూపాయల చెక్కును కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ కరీం పార్టీ నాయకులతో కలిసి సోమవారం రోజు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు బాల్కొండ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎస్టీ సేల్ మండల అధ్యక్షులు నందు నాయక్, కాంగ్రెస్ నాయకులు యోగేంధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏర్గట్ల ఎస్సైని మర్యాదపూర్వకంగా కలసిన గౌడ సంఘ సభ్యులు

**సూర్య ఏర్గట్ల**



నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండలం లోని తాళ్లరాంపూర్ గ్రామానికి చెందిన గౌడ సంఘ సభ్యు లు ఏర్గట్ల ఎస్సై పడాల రాజేశ్వర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. అనంతరం గౌడ సంఘ సభ్యులు మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో మా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ ప్రజాప్రతినిధులు మాజీ సర్పంచ్ రామా గౌడ్, మాజీ ఎంపీటీసీ దిబ్బ సుదర్శన్, గౌడ సంఘ సభ్యులు లింగాల గంగాధర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన బోర్లం నాయకులు

**సూర్య -బాన్సువాడ రూరల్**



నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి ధనసరి అనసూయ (సీతక్క ) ను బాన్సువాడ మండలం బోర్లం కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం ప్రజాభవన్లో ఆమెను కలిసి పుష్పగుచ్ఛము శాలువాతో సత్కరించారు. గ్రామ అభివృద్ధి విషయంలోసహకరించాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బోర్లం మాజీ ఎంపీటీసీ సభ్యురాలు శ్రీమతి పెద్దపట్లోళ్లశ్రావణి దేవేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు, మన్నే విటల్, దేవేందర్ రెడ్డి, బోర్లం మాజీ సదర్స్ దడిగేఅహ్మద్, షేక్ మహబూబ్, బోర్లం కాంగ్రెస్ యూత్ నాయకులు ఖాదిరెడ్డి చిన్ను, తదితరులు పాల్గొన్నారు.

## RBSK వైద్యుల బృందం ఆధ్వర్యంలో పిల్లలకు వైద్య పరీక్షల

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలం లోని ఆర్గొండ గ్రామంలోని ZPHS స్కూల్ లో సోమవారం RBSK వైద్య బృందం ఆధ్వర్యంలో పిల్లలందరికీ వైద్య పరీక్షలను నిర్వహించి మరియు సమస్యలు ఉన్నవారికి మందులు అందజేయడం జరిగింది కొంతమందిని నిజామాబాద్ హాస్పిటల్ కి రిఫరల్ చేయడం జరిగింది అని RBSK డాక్టర్ల బృందం తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ హరీష్ గౌడ్,డాక్టర్ దివ్యభారతి ,ఏఎన్ఎం నీరజ ,స్వప్న ఫార్మసిస్ట్ మరియు HM&MEO పూర్ణచంద్రరావు మరియు స్టాఫ్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసిన వై డి ఎఫ్ యూత్ సభ్యులు

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండలంలోని కళ్యాణి గ్రామములోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో (వై డి ఎఫ్,) ఎల్లారెడ్డి డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సోమవారం పేద పిల్లలకు 30 వేల రూపాయలతో ఉచితంగా స్కూల్ బ్యాగులు, పెన్నులు నోటు పుస్తకాలు స్పోర్ట్స్ కిడ్స్ అందజేశారు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థిని విద్యార్థులకు ఎల్లారెడ్డి డెవలప్మెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గత తొమ్మిది సంవత్సరాల నుండి ఎల్లారెడ్డి అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు, ప్రతి సంవత్సరం విద్యార్థిని విద్యార్థులకు బ్యాగులు పెన్నులు టై బెల్టులు, అందజేయడంలో తమ వంతు కృషి చేస్తున్నట్లు వారు తెలిపారు, రాబోయే సంవత్సరం ఎల్లారెడ్డి మండల చదువుతున్న





నిరుపేద విద్యార్థిని విద్యార్థులు బాగా చదివి ఫస్ట్ క్లాస్ లో పాస్ అయ్యే వారికి అనేక రకాలుగా పారితోషికం రూపంలో అందజేస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు అందుకే ఎల్లారెడ్డి డెవలప్మెంట్ ఫెడరేషన్ ను స్థాపిం చినట్లు వారన్నారు విద్యార్థిని విద్యార్థులకు 30 వేల రూపాయల విలువ గల నోట్ బుక్స్, స్కూల్ బ్యాగ్స్ టై బెల్టులు  అందజేయ్యడం తో విద్యార్థిని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు అనంతరం హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణకు ఎల్లారెడ్డి డెవలప్మెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానం చేశారు, అనంతరం ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ మాట్లాడుతూ వై డి ఎఫ్ యూత్ సభ్యులు చేస్తున్న సేవ నిరతికి ధన్యవాదాలు తెలియజేశారు ఆయన మాట్లాడుతూ ఎక్కడో ఉద్యోగాలు చేస్తూ ఉన్నపటికీ తమ స్వగ్రామమైన ఎల్లారెడ్డి మండలం లోని విద్యార్థిని విద్యార్థులకు సేవ చేయడానికి మంచి అవకాశం గా తీసుకున్నం దుకు ధన్యవాదాలు తెలిపారు ,ప్రభుత్వ పాఠశా లలో చదువుతున్న విద్యార్థులకు కూడా నాణ్యమైన విద్య అందాలనే ఉద్దేశ్యంతో  విద్యార్థులకు అవసరమైన సామగ్రిని అందించడం అభినందనీయమన్నారు. ఇలాంటి సామాజిక కార్యక్రమాల ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విద్యార్థులు సంఖ్య పెరుగుతుదన్నారు ఈ కార్యక్రమం లో స్కూల్ ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో నాగరాజు గౌడ్, ఉపాధ్యాయులు సుమన్ కుమార్, వెంకటరమణ, వ్యాపారవేత్త సిద్ధి చక్రధర్ గుప్తా, అనిల్ కుమార్, బాలయ్య, పరిష రవికుమార్, పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్ ను కలిసిన ప్రభుత్వ ప్లీడర్ శ్యాం గోపాల్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారిగా కామారెడ్డి జిల్లా కోర్టుకు ప్రభుత్వం తరఫున ప్రభుత్వ లీడర్ గా మొట్టమొదటిసారి నియమితులైన  కె. శ్యామ్ గోపాల్ రావు. గవర్నమెంట్. ప్లీడరుగా అడ్వకేట్. కామారెడ్డి జిల్లా ఏర్పడిన తర్వాత మొదటిసారిగా గవర్నమెంట్ ప్లీడరు గా ఎన్నికైనందున మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ గారిని కలవడం జరిగింది. తెలంగాణ ఏర్పాటు అయినా తరువాత మొదటిగా గవర్నమెంట్ లీడర్ గా బాధ్యతలు స్వీకరించి నందును కలెక్టర్ ఆయనకు అభినందనలు తెలిపారు. మరియు కేసులు విషయంలో సానుకూలంగా స్పందించి తన వంతు సహకారం అందిస్తామని కోర్టు వ్యవహారాలు చూసుకోవాలని కలెక్టర్ ఆయనను  కోరడం జరిగింది.

## ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 1500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

**- ప్రాజెక్ట్ డైరెక్టర్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 1500 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి జాబితాను సిద్ధం చేయాలని నిధుల మంజూరుకు సిద్ధంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి ఆదేశాలు ఇచ్చారు. ప్రభుత్వ అనుమతి ఇచ్చిన తర్వాత లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుంది ప్రభుత్వం మంజూరు చేయబడిన లబ్ధిదారులకు పంచాయతీ సెక్రెటరీ లేదా వార్డ్ ఆఫీసర్ వచ్చి మార్కౌట్ ఇచ్చిన తర్వాతనే ఇండ్లను ప్రారంభించవలెనని సంబంధిత శాఖ అధికారులు తెలియజేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులలో ఎవరైనా మంజూరు కాకుండా మరియు పంచాయతీ సెక్రటరీ వార్డ్ ఆఫీసర్ వచ్చి మార్కౌట్ ఇవ్వకుండా ఎవరు కూడా ఇండ్లను ప్రారంభించకూడదని ఇందిరమ్మ ఇండ్ల ప్రత్యేక అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎల్లారెడ్డి ఆర్డీవో గా బాధ్యతలు స్వీకరించిన పార్థసింహారెడ్డి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



నూతనంగా ఎల్లారెడ్డి ఆర్డిఓగా బాధ్యతలు స్వీకరించిన పార్థసింహ రెడ్డి సోమవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ను మర్యాదపూర్వకంగా పూల మొక్కను ఇచ్చి కలిసినారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భూ భారతి రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారం పై ఫోకస్ పెట్టాలని వాటితోపాటు ఇతరత్రా రెవెన్యూ, అభివృద్ధి, సంక్షేమ పథకాల   అమలు సక్రమంగా చేయాలని  సూచించారు.

## తీన్మార్ మల్లన్న చింతపండు నవీన్

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండల కేంద్రం లో అనుచిత వాక్యాలని కందించిన బి ఆర్ ఎస్ నాయకుడు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పై చేసిన అనుచిత, అసభ్యకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను మహిళల గౌరవాన్ని కాపాడటం మన సంస్కృతి. వ్యక్తిగత దూషణలు, మహిళలను కించపరిచే వ్యాఖ్యలకు రాజకీయాల్లో చోటు లేదు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న ప్రజాప్రతినిధులు మాట్లాడే భాష మహిళలను కించపరిచేలా ఉండడం తగదు. ఆడబిడ్డల గురించి మాట్లాడేటప్పుడు సోయితో మాట్లాడితే మంచిది. తీన్మార్ మల్లన్న వెంటనే ఎమ్మెల్సీ కవితక్కాకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి. ఎంఎ, షహీద్ బాల్కొండ మండల మాజీ కో ఆప్షన్ మెంబర్ కండించారు.

## రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వం

**- మీడియా సమావేశంలో మాజీ జడ్పీ చైర్మన్ విఠల్ రావు**

**సూర్య మాక్లూర్**



మండల కేంద్రంలో గల ఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో మాజీ జిల్లా పరిషత్ చైర్మెన్ విఠల్ రావు సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు బోనస్,రైతు భరోసా,పూర్తి స్థాయిలో ఋణ మాఫీ చేయకుండా రైతులను మోసం చేసిందన్నారు. ఆరు గ్యారంటీలతో అధికారంలోకి వచ్చి మహిళలకు ఒక్క ఉచిత బస్సు పథకం అమలు చేసిందన్నారు. కళ్యాణలక్ష్మితో పాటుగా తులం బంగారం ఇస్తానని మోసం చేయడం సబబు కాదన్నారు. యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా మోసం చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలుకై కేంద్ర ప్రభుత్వన్ని నిలదీయాలన్నారు. విద్యార్థులకు ఫీ రియంబర్స్మెంట్,స్కాలర్షిప్ రాక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. గత ప్రభుత్వంలో హయాంలో గల పల్లె ప్రగతి పథకాన్ని ఏర్పాటు చేసి గ్రామంలో పచ్చదనం,పరిశుభ్రత వంటి కార్యక్రమాలను కొనసాగించాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మాక్లూర్ మాజీ సర్పంచ్ అశోక్ రావు,రమణ రావు,అంజయ్య,మాజీ సర్పంచులు,బిఆర్ఎస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**సూర్య - మోపాల్**

మోపాల్ మండల్, కాస్పగ్ తండా, పరిసరాల్లోని వాగులో ఇసుకను అనుమతి లేకుండా తరలిస్తున్న స్థానికుడు బాధవత్ పీర్ సింగ్ పై కేసు నమోదు చేసి ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకుని ఠాణాకు  తరలించి నట్లు ఎస్ ఎచ్ వో సుస్మిత తెలిపారు.

## నూతన ఆర్డీవోను సన్మానించిన మాజీ జడ్పిటిసి

**సూర్య, నాగిరెడ్డిపేట్**



ఎల్లారెడ్డి ఆర్డీవోగా పార్థసింహారెడ్డి ఇటీవలే పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా, సోమవారం స్థానిక తాజా మాజీ జడ్పిటిసి ఉమ్మన్న గారి మనోహర్ రెడ్డి, ఆర్డీవోను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ వంశీకృష్ణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## రామారెడ్డి ఎస్ఐ గా లావణ్య బాధ్యతల స్వీకరణ అభినందించిన భారత్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**సూర్య రామారెడ్డి**



రామారెడ్డి పోలీస్ స్టేషన్ కి నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై లావణ్య ను కలిసిన బీజేపీ యువమోర్చ కామారెడ్డి జిల్లా కార్యదర్శి, సీఆర్ఓ భారత్ తెలంగాణ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఇసాయిపేట నరేష్.రామారెడ్డి లో జరుగుతున్న పలు అంశాలపైన చర్చిండం జరిగింది, అనంతరం ఎస్సై గారికి సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ లావణ్య మాట్లాడుతూ శాంతిభద్రతలకు విగాథం కలిగిస్తే ఎవరినైనా ఉపేక్షించేది లేదని ఫ్రెండ్లీ పోలీస్ లకు సహకరించాలని పోలీసులు కూడా ప్రజలకు సహకరిస్తారని సందర్భంగా ఆమె తెలియజేశారు శాంతి భద్రతల విషయంలో రాజీ ప్రసక్తే లేదని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకే పని చేస్తామని ఆమె తెలిపారు.

## రామేశ్వర్ పల్లెలో రామాలయ స్లాబు నిర్మాణ పనులు ప్రారంభం

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని రామేశ్వర్ పల్లిలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయ స్లాబు నిర్మాణ పనులను సోమవా రం ఆలయ నిర్మాణ కమిటీ సభ్య లు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణానికి మండలంలోని ర్యాగట్లపల్లికి చెందిన నాగన్నగారి శ్రీకాంత్ రెడ్డి 15 వేల ఒక వంద 16 రూపాయలు, లక్ష్మీ దేవుని పల్లికి చెందిన గడ్డం సిద్ధిరా మిరెడ్డి 11 వేల 16 రూపాయలు, బిక్కనూరుకు చెందిన గజ్జల బిక్షపతి 11 వేల ఒక వంద 16 రూపాయలు, అంతంపల్లికి చెందిన చిట్టెడి రాజిరెడ్డి 11 వేల 16 రూపాయల విరాళాల ను ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వీడిసి అధ్యక్షుడు మద్ది సూర్యకాంత్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు తక్కల్ల నర్సారెడ్డి, నాయకులు చంద్రారెడ్డి, వినోద్ గౌడ్, నరేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి సభ్యులు ఉన్నారు

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య- బిక్కనూర్**

స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు తిరుమల్ స్వామి ఆధ్వర్యంలో సోమవారం సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక సినిమా టాకీస్ చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం బీసీ నాయకులు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం దేశానికే ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్యాల సుదర్శన్, మాజీ వైస్ ఎంపీపీ తాటిపాముల లింబాద్రి, గజ్జె సురేష్, నీల ఆంజనేయులు, సాజిద్, మద్దూరి రవి, కర్నాల శ్రీనివాస్ పార్టీ బిసి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## బహుజన ఆలయ్ బలయ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**సూర్య- బిక్కనూర్**

భారత రాజ్యాంగం రచించబడి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 27వ తేదీన నిర్వహిస్తున్న భారత రాజ్యాంగ పరిరక్షణ బహుజన ఆలయ్ బలయ్ కార్యక్రమానికి హాజరుకావాలని మండల మాజీ ఎంపీపీ బైండ్ల సుదర్శన్ కు జిల్లా అధ్యక్షులు బొంద రాజ్ కుమార్ సోమవారం ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బట్టెంకి బాల్ రాజు,జిల్లా గౌరవ అధ్యక్షుడు గ్యార చంద్రం,మాచారెడ్డి మండల అధ్యక్షుడు మారుపాక లక్ష్మిరాజం, బీబీపేట్ మండల ఉపాధ్యక్షుడు రొడ్డ రాజు,కామారెడ్డి పట్టణ జనరల్ సెక్రెటరీ దెబ్బటి రవితేజ, సదాశివా నగర్ ప్రధాన కార్యదర్శి బోండ్ల రాజశేఖర్ తదితరులు ఉన్నారు.